# సాధన

## విశ్వనాథ అచ్యుతదేవరాయలు

అది పది ఏండ్ల క్రిందటి మాట. శర్మతో నాకు మొదటిసారి పరిచయము ఒక మిత్రుని ఇంటిలో నైనది. రాత్రిపూట భోజనములయిన తరువాత. చావడిలో కూర్చున్నాము. మిత్రుడు శర్మను నాకు పరిచయము చేసి, ఆయన కవి యని చెప్పెను. పరిచయవాక్యము లయిన తరువాత-నేనాయనను తన పద్యములను వినిపించమన్నాను. అందరు రచయితల వలెనే ఆయన కూడ ఒత్తిడి చేసినగాని చదవడని నా ఊహ. కాని వెంటనే ఆయన తన పద్యములను చదవమొదలిడెను. అతని కంఠమే శ్రావ్యము. అందులో రాగచ్ఛాయగా చదివెనేమో! ఆరంభముననే నేనాయనకు సుముఖుడనైతిని. ఆ రాత్రి ప్రొద్దుపోవు వరకు ఆయన తన పద్యములు చదువుటయు, నేను వినుటయునైనది. ఆయన కవితాపద్ధతి అచ్చముగా పోతన్నగారి పద్ధతివలె నున్నది. మెత్తని శయ్య, సుకుమారమైన భావములు. ఏరిన ప్రతివస్తువు భక్తిపూరితమైనది.

క్రమముగా శర్మతోడి పరిచయము స్నేహముగా మారినది. ఆ స్నేహమంతయు నేను కలిపించుకొన్నది. ఆతని ప్రయత్న మేమియు లేదు. సహజముగా మితభాషి; సామాన్య విషయములందు భావోద్రేకము లేనివాడు. అందువలన నా కది సహజముగానే తోచినది.

ఆ ఊరిలో నేను నెలరోజులున్నాను. ప్రతిరోజు అతని ఇంటికి వెళ్లుట పరిపాటి అయినది.

ఒకరోజున అతనిని భక్త్యేతరమైన విషయముల మీద నీ వెందుకు వ్రాయవని అడిగితిని. అత నన్నమాట లివి : "సర్వార్థముల

మనస్సంభవములు. ఐహికేచ్ఛలను దూరముచేయుటకు చేసెడి ప్రయ
త్నమే నా రచనలు" – తరువాత నేను మాట్లాడలేదు.

అతని కవిత్వము మీద నాకున్నంత ఆదరణ అతనికి లేదని నాకు తెలిసినది. అతని రచన లేవియు ప్రచురితము కాలేదు. నే నొకసారి ప్రచురించమంటిని. అతను ప్రయోజనములేదని సమాధానము చెప్పెను. అతను మాట్లాడెడు పద్ధతి చిత్రముగా నుండెడిది. ప్రసంగములో వాద మున కెడమివ్వని విధమది.

* * * *

తరువాత, రెండేండ్లు నా కా ఊరుపోవుటకు పడలేదు. వెళ్లిన మరునటి రోజున శర్మని చూచుటకు పోతిని. శర్మ యింటిలో లేడు. ఆయన భార్య ఉన్నది. శర్మకొరకు ఆమె నడిగితిని. ఆమె కంట తడి పెట్టినది. నా కర్థముకాలేదు. కొంచెము సేపయినతరువాత కండ్లుతుడుచు కుని, ఆమె కథ చెప్పినది – సంవత్సరము క్రిందట ఒకరోజు రాత్రి శర్మ ఇల్లు వదలిపోయినాడట. ఎక్కడకు వెళ్లెనో ఎవ్వరికిని తెలియదు. ఆరోజు రాత్రివరకు కూడ ఎవ్వరితోడను ఒక్కమాట కూడ అనలేదట. బంధువులను, ఎరిగినవారిని పంపి నలుదిక్కుల వెతికినారట. ప్రయోజ నము లేకపోయినది– నాకు నోటివెంట మాటరాలేదు.

వాళ్లది కల సంసారము. పాతిక ఎకరముల మాగానిపొలమున్నది. శర్మ పెద్దకొడుకు ఈడువచ్చినవాడు. కాలేజిలో చదువుచుండెను. అందు వలన శర్మ లేకపోయినను ఆ సంసారమునకు యిబ్బందిలేకుండ జరుగు చుండెను.

కొంతసేపటికి నే నింటికి పోవుటకని లేచితిని. నాకు శర్మ రచనలు జ్ఞాపకమునకు వచ్చినవి. నే నామెను 'శర్మ వ్రాసిన రచనలను నా కివ్వవలసినది. నేను ప్రచురించెద' నని అడిగితిని.

ఆనాటి రాత్రి కర్ణ కన్న తోటయందు మర్రిచెట్టు కొమ్మమీద పండు పెట్టినది. అతని దగ్గర ఒక్కటి మిగులలేదు.

* * * *

మరికొంత సంవత్సరములకు తరువాత కర్ణారావు పెండ్లి మన్న జరిగినది. పెండ్లి వైభవముతో కర్ణుడు అందరి మన్ననలు పట్టెను. వచ్చినవారు పెండ్లి ముగియుట కంటె నాటకమే ప్రధాన దేశాంతర గతులయ్యె నప్పటికి. ఆ పెండ్లిలో కర్ణునికి కలుగుటయు కలిగినది.

అది వైశాఖమాసము, వెన్నెలరాత్రి. పెండ్లి పందిరిలో ఒకనాడు మేళము ప్రారంభించినారు. క్రమముగా ప్రసంగము కర్ణుని పైకి వచ్చినది. అందరును అతని గుణగణములే ప్రశంసించిరి. కొందరు కీడు వచ్చిన తరువాతనే యుండెననిరి. అతడు చదువుకొనినాడు కాదని ఒక మిత్రుడనెను. అతని కవిత్వములో ఇది అది అని చెప్పుటకు లేదే దని వ్యక్తమయ్యెనని యొంగోకరు. అతనెప్పుడూ అనెడువాడు: 'కవిత్వము కానిమ్ము, సంగీతము కానిమ్ము, ఏ కళ అయినను మనుజుని వరకు ఉపయోగపడు నావంటి' దని. పెండ్లి తరువాత చెప్పుకొను పెట్టినట్లు. అది ఏమి ఏరో ; దానిని దాటుటంత దుర్ఘటమా కన్నెను వారందరు నిద్రలో పడిరి. అంతయు నిశ్శబ్దము. వ్యాపారా మెంత పెద్దది ; తెప్పకట్టు చేర్పులో ఏటిమాటయే మరచిపోయెను ; ఆ దృశ్యమే చిత్రము :

రాత్రిలో మర్రి వేపచెట్టుమీద చిలక ఉన్నట్లుండి ఒక్కసారి రెక్కలు రెపరెపలాడించి లేచి పోయెను.

* * * *

క్రిందటి వేసంగిలో హిమవత్పర్వతప్రాంతము చూచుటకై బదరీ నారాయణము పోతిని. హరిద్వారమునుండి బదరీనాథ కాలినడక.

రోజునకు యిరువది మైళ్లు నడచుట. ఏ పట్టిలోనో రాత్రి విశ్రాంతి, ప్రొద్దుననే మరల ప్రయాణము. దారికొకవైపున ఎత్తైన కొండలు, రెండవవైపున లోతయిన లోయలో అతివేగముగా ప్రవహించు 'అలక నంద'. సృష్టిలోని నిమ్నోన్నతములను చక్కగా ప్రతిబింబించును. కీర్తినగరముదాటిన తరువాత కావలెను పట్టికి చేరిన తరువాత, త్రైరీకుల బాటను వదలి, వాహ్యాళికై ప్రక్కనున్న అడివిలోనికి పోతిని. అడవి అంతయు నిశ్శబ్దముగానున్నది. ఎండుటాకుల మీది కాలిచప్పుడు తప్ప వేరేమియు వినరాలేదు. కొంచెముదూరముపోయి ఎత్తయిన బండమీద కూర్చుంటిని. అప్పుడే సూర్యు డస్తమించుచున్నాడు. కొండకొమ్ముల మీద సూర్యాస్తమయము రమ్యముగానుండెను. ఎఱ్ఱని సూర్యకాంతి అడవినంతను కాషాయ రంగుపూత పూసెను. ఎత్తయిన బాదిదచెట్ల మీది విప్పారిన ఆకులు కాషాయ వస్త్రములవలె గాలికి ఊగులాడెను. 'ఆశ్రమాంతర భూరుహాగ్రములు మునికోటిబద్ధ కాషాయ దృష్టిజాల' అన్న పెద్దన్నగారి మాట జ్ఞాపకమునకు వచ్చెను.

కొంచెం దూరముగా ఒక అడివికోడి కూతకూసి, చరచరా పరుగెత్తెను. అడివియే చిత్రము. అంతవరకు ఆ కోడి అక్కడ ఉన్నట్లే తెలియలేదు. వెనుకనుండి ఎవరో కాషాయాంబరధారి పోవు చుండెను. ముఖ కవళిక గుర్తుపట్టనంత దగ్గరకాదు; మరియు నంత దూరముకాదు. వెనకనుంచిచూడగా ఆ నడకతీరు ఎక్కడనో చూచి నట్లున్నది. కొంతసే పయినతరువాతగాని శర్మ అయివుండవచ్చునన్న ఊహ రాలేదు. అప్పటికప్పుడే ఆ వ్యక్తి చూపుమేర దాటిపోయెను నేను లేచి ఆ వైపుగా కొంతదూరము పోతిని. ఎవ్వరును కనబడలేదు అప్పుడే చీకటులు క్రమ్ముచుండెను. అడివిలో దారులు అన్నియునొక్క కే జంతువుల కాలిగుర్తులవల్ల తప్ప అవి దారులని తెలియుటే కష్టము

ఇంక లాభంలేదని వెనుదిరిగి వచ్చుచు 'శర్మా' అని పెద్దగా కేకలు పెట్టితిని. గుబురుగా పెరిగిన అడివిచెట్లు చిత్రముగా ప్రతిధ్వనించినవి.

నెమ్మదిగా తిరిగి చట్టికి చేరితిని. ఆ చట్టీలో కొంతమంది తెలుగు యాత్రికులు కలిసినారు. భోజనానంతరము అందరమును విశ్రాంతిగా పక్కలుపరచి పరుండినాము. నా ప్రక్కనున్న యాత్రికులు వేదాంత చర్చలోనికి దిగినారు. ఈ వాతావరణమే చమత్కార మయినది. గంభీర మయిన ప్రకృతి సన్నిహితత్వము వలననేమో! ఈ శరీరముయొక్క అల్పత్వము తెలిసి, ఎంతటి రాగియయ్యును తాత్కాలిక వైరాగ్య భావ మయినను పొందక ఉండడు. నాకు దూరముగా సంచి తలగడగా పడు కొన్న ఒక యాత్రికుడు గొంతెత్తి యీ పద్యము చదివెను.

కలలం బోలెడి పుత్త్రమిత్రవనితాగారాది సంయోగముల్
జలవాంఛారతి ఎండమావులకు నాసల్ చేయు చందంబునం
దలతున్ సత్యములంచు మూఢుడ వృథా తత్త్వజ్ఞుడన్ నాకు నీ
విలసత్పాదయుగంబు సూపి కరుణన్ వీక్షింపు లక్ష్మీపతీ!

ప్రశాంతమయిన ఆ వాతావరణంలో శ్రావ్యంగా చదివినపద్యం కొండగాలులమీదుగా ఆ ప్రదేశమంతా వ్యాపించింది. నా కొక్కసారి శర్మకథ అంతా జ్ఞాపకానికి వచ్చింది.

*

Scanned with CamScanner